# వ్యాసం

1. ఆంగ్లంలో 'ఎస్సే' అనే మాటకి సమానర్థంగా వాడే ప్రక్రియ?

జ. వ్యాసం

2. 'వ్యాసం' అనే పదాన్ని పేర్కొన్న నిఘంటువు?

జ. బ్రౌన్ నిఘంటువు

3. వ్యాసం శబ్దానికి అర్థం?

జ. విస్తరించు

4. తెలుగులో వ్యాసానికి మార్గదర్శకుడు?

జ. సామినేని ముద్దు నరసింహం

5. సామినేని రచించిన వ్యాస సంపుటి?

జ. హితసూచని

6. వ్యాసాన్ని మొదట ప్రమేయం అని వ్యవహరించిందెవరు?

జ. సామినేని

7. వ్యాసాన్ని సంగ్రహములు అని వ్యవహరించిందెవరు?

జ. పరవస్తు వెంకట రంగాచార్యులు

8. వ్యాసాన్ని ఉపన్యాసం అని వ్యవహరించిందెవరు?

జ. కందుకూరి వీరేశలింగం పంతులు

9. వ్యాస చంద్రికను రాసిందెవరు?

జ. గురజాడ

10. ఉపన్యాస పయోనిధి వ్యాస సంపుటి ఎవరిది?

జ. కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి

SAKSHI

11. 'సాక్షి'వ్యాసాల రచయిత?

జ. పానుగంటి లక్ష్మీనరసింహం

12. 'లక్ష్మణరాయ వ్యాసావళి' వ్యాస రచయిత?

జ. కొమర్రాజు లక్ష్మణరావు

13. 'సాహిత్యమొర్మరాలు' వ్యాస సంపుటి ఎవరిది?

జ. తాపీ ధర్మారావు

14. కట్టమంచి రామలింగారెడ్డి వ్యాస సంపుటాలు?

జ. వ్యాస మంజరి, పంచమి

15. తెలుగు తొలి వ్యాస రచయిత్రురాలు?

జ. పోతం జానకమ్మ

16. గౌతమీ వ్యాసాల కర్త?

జ. పింగళి లక్ష్మీకాంతం

## గల్పిక

17. పరిమాణంలో కథానిక కంటే చిన్నది?

జ. గల్పిక

18. ఓ వ్యక్తి అనుభవం, ఓ దశ, ఓ సంస్థ పరిణామ క్రమంలోని విశేషం వస్తువుగా ఉండే ప్రక్రియ?

జ. గల్పిక

19. గల్పికలో ప్రధానంగా ఉండేది?

జ. విమర్శ

20. అంపకాలు పాఠ్యాంశం ఏ ప్రక్రియకు చెందింది?

జ. గల్పిక

21. గల్పిక రచనలో కూడా ప్రసిద్ధుడైన నవలా రచయిత?

జ. కొడవగంటి కుటుంబరావు

## పీఠిక

22. గ్రంథం, గ్రంథ నేపథ్యం, రచయిత లేదా మరొకరు రాసే పరిచయ వాక్యాల్ని ఏమంటారు?

జ. పీఠిక

23. ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, ఆముఖం మొదలైన పేర్లున్న ప్రక్రియ?

జ. పీఠిక

24. 'వదరుబోతు' పాఠ్యాంశ పీఠిక రచయిత?

జ. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ

25. శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానానికి పీఠిక రాసిందెవరు?

జ. గుడిపాటి వెంకట చలం

26. ఆరుద్ర రచించిన 'త్వమేవాహం' పీఠిక రాసిందెవరు?

జ. శ్రీశ్రీ

27. నగ్నముని రచన 'కొయ్య గుర్రం' పీఠిక రాసిందెవరు?

జ. చేకూరి రామారావు

SAKSHI